తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం  సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం
02 జూన్ 2026
పేజీలు : 8
Follow :



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా ముగించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నాగారం మండలం ఫణిగిరి ఐకెపి సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సెంటర్లో మొత్తం 1571 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, ఇందులో ఇప్పటి వరకు 1488 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని,మిగిలిన ధాన్యాన్ని రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని మండల ఏపీఎం వెంకట రెడ్డి మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నాగారం మండలంలోని మహిళలకు మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన బస్సులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని గ్రామ పంచాయతీలో మహిళా శక్తి భవనాలు కట్టించడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరు లుగా చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, డీఎస్ఓ మోహన్ బాబు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మండల ఏపిఎం వెంకటరెడ్డి, ఐకేపీ మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట కలెక్టరేట్ ప్రాంగణంలో నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను సోమవారం పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

### ఉరుకుల పరుగుల జీవితంలో

### యోగ సాధనతో స్ఫూర్తిగా నిలిచిన బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్

## ‘యోగ’తోనే ప్రశాంతత, ఆరోగ్యం



**భూదాన్ పోచంపల్లి, జూన్ 1 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 2022 ఏప్రిల్ 14న ఉచిత సమ్మర్ యోగ క్యాంపుగా ప్రారంభమైన యోగ శిక్షణ కార్యక్రమం ప్రస్తుతం ఆరోగ్య చైతన్యానికి వేదికగా మారింది. యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనే లక్ష్యంతో యోగ శిక్షకురాలు కొయ్యడ సంధ్యా కాశీనాథ్, డా. సీత భాస్కర్, కొయ్యడ లింగస్వామి, కేమా విష్ణు, కొండమడుగు మల్లేష్, చింతల రామకృష్ణ, చింతకింది కిరణ్, జీనుకల యాదగిరి, నల్ల నగేష్, దోర్నాల బాలరత్నం, కడవేరు చంద్రశేఖర్, సీత కృష్ణ, కొంగరి ప్రకాష్, వీడేం రామనాధం, విష్ణు, స్కైలాబ్, సిలువేరు బాలనర్సింహా, ఈపూరి ముత్యాలు, కర్నాటి బాలరాజు, సిరిమల్లె పరమేష్, కటిక ఐలయ్య, చింతల రామచంద్రం తదితరులు కమిటీగా ఏర్పడి బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ను స్థాపించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మండలంతో పాటు జిల్లాలో మంచి గుర్తింపు పొందుతున్నారు. యోగ శిక్షకురాలు కొయ్యడ సంధ్యా కాశీనాథ్ పలువురికి యోగ శిక్షణ అందిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఒక మహిళగా కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే యోగ సాధనలో ముందుంటూ యువత, మహిళలు, వృద్ధులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్లో ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు క్రమం తప్పకుండా ఉచిత యోగాభ్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతూ ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించాలని సూచిస్తున్నారు. చిన్న స్థాయిలో ప్రారంభమైన ఈ యోగ క్యాంపు ప్రస్తుతం అనేక మందిని ఆకర్షిస్తూ ఆరోగ్య అవగాహన కల్పించే వేదికగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు.

యోగ నా జీవితంలో ఒక సాధన మాత్రమే కాదు, ఒక సేవా మార్గం కూడా. యోగ లో అనేక, సర్టిఫికెట్లు పొందడం ద్వారా యోగపై మరింత అవగాహన పెంచుకున్నాను. యోగ శిక్షకురాలిగా మహిళలు, యువత, పిల్లలు మరియు వృద్ధులకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించేందుకు కృషి చేస్తున్నాను. యోగను ప్రజల్లో మరింత విస్తరించడమే నా లక్ష్యం.

**కొయ్యడ సంధ్యా కాశీనాథ్,యోగ శిక్షకురాలు**



“ప్రస్తుత జీవనశైలిలో ఉరుకులు పరుగుల జీవితంతో గుండె పోటు, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో యోగ చేయడం వల్ల ఇలాంటి వ్యాధులను కొంతవరకు నివారించవచ్చు. ప్రతిరోజూ యోగ సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుంది. యోగ ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడేందుకు దోహదపడుతుంది”

**సంస్థ అధ్యక్షులు డా. సీత భాస్కర్**

”ప్రతిరోజూ యోగ చేయడం వల్ల శారీరకంగా ఫిట్‌గా ఉండటంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తోంది. యోగ మా దైనందిన జీవితంలో భాగమైంది. యోగ ప్రారంభించే ముందు నా బరువు 86 కిలోలు ఉండేది, క్రమం తప్పకుండా యోగ చేయడంతో ఇప్పుడు 78 కిలోలకు తగ్గింది. యోగ వల్ల బరువు తగ్గడమే కాకుండా శరీరంలో ఉత్సాహం, చురుకుదనం కూడా పెరిగాయి.”

కొయ్యడ లింగస్వామి

”ఉదయం యోగ చేయడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉంటున్నాం. ఉచితంగా ఇలాంటి శిక్షణ అందించడం అభినందనీయమైన విషయం.”

**చింతల రామకృష్ణ**

”యోగ సాధన ప్రారంభించిన తర్వాత ఆరోగ్యపరంగా మంచి మార్పులు కనిపిస్తున్నాయి. ప్రతిరోజూ యోగ చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తోంది. బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ద్వారా అందిస్తున్న ఉచిత యోగ శిక్షణ మరింత మందికి ఉపయోగపడుతోంది.”

**–కొండమడుగు మల్లేష్**

”ప్రతిరోజూ యోగ చేయడం వల్ల శరీరం చురుకుగా ఉండటంతో పాటు ఆరోగ్యపరంగా మంచి మార్పులు కనిపిస్తున్నాయి. యోగ చేయడం అలవాటుగా మారి ఇప్పుడు రోజువారీ జీవితంలో భాగమైంది.”

–బావండ్ల రాజు



# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి: సిపిఐ

## అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి: దుర్గ్యాల సుధాకర్



**మణుగూరు, జూన్ 01 (జనంసాక్షి):** స్వరాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి మాజీ తెలంగాణ విద్యార్థి జేఏసీ కన్వీనర్ దుర్గ్యాల సుధాకర్ అన్నారు. సోమవారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ జూన్ రెండవ తేదీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 13 సంవత్సరాలు కావస్తున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొని అనేక కేసులు నిర్బంధాలను ఎదుర్కొనే జైలుపాలు, అనేక అరెస్టులతో ఎంతో మంది ఉద్యమకారులు ఉద్యమాలు చేశారని, అనేకమంది తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులై తమ ప్రాణాలు తీసుకుని,రాష్ట్రం కోసం త్యాగం చేశారని అన్నారు.13 సంవత్సరాలు కావస్తున్న నేటికి అమరులైన కుటుంబాలను గుర్తించటంలోగత ప్రభుత్వం 10 సంవత్సరాల ఇప్పటి ప్రభుత్వం కూడా విఫలమయ్యారని దీనివలన నిరుద్యోగం విపరీతంగా పెరిగి పోయిందని ఉద్యమంలో పాల్గొన్న అనేక వేల మంది నిరుద్యోగ యువత వయస్సు పెరిగి పోయి ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ఇల్లు గడవక బ్రతుకు భారంగా గడుపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే తెలంగాణ అమరుల త్యాగాల పునాదులమీద ఏర్పడినది తెలంగాణ అని, ఉద్యమ కారులను,అమరవీరుల కుటుంబాలను గుర్తించి వారిని ఆదుకుంటామని చెప్పారు. ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను ఇప్పటికి అమలు చేయలేదన్నారు. నీరు,నిధులు, నియామకాల మీద అమలు జరిగేలా చేస్తామన్న మాటలను అమలు పరచాలని, తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ కారులకోసం ,వయోపరిమితి (వయసు సడలింపు) పెంచాలని,పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల కోసం అమరవీరుల కుటుంబాల కోసం ఒక కమిటీ ప్రతిపాదన వేసింది. ఆ కమిటీ నాలుగు రకాలుగా విభజనగా ఉద్యమకారులను గుర్తిస్తామని ప్రకటన చేసిందని, ప్రభుత్వం, కమిటీ వెంటనే ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వారు గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త పెన్షన్ వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, కూడా అమలు జరగడం లేదని, వెంటనే కొత్త పెన్షన్ విధానం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం ఎక్కువైందని. అర్హత కలిగినటువంటి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జక్కుల రాజబాబు,సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్,ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శిలు రాయల బిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, చింతల దశర ధం ,ఎస్వి నాయుడు, కొత్తపల్లి సీతారాములు, బోసెట్ సంపత్ ఆధర్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు నూతన గృహాలను అందజేసిన మాజీ ఎంపీపీ జగదీశ్వర్ రెడ్డి

**గుర్రంపోడు, జూన్ 1 (జనంసాక్షి) :** గుర్రంపోడు మండల పరిధిలోని తేనెపల్లి తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీపీ చనమల్ల మాధవి జగదీశ్వర్ రెడ్డి గృహాలను రిబ్బన్ కట్ చేసి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో వెనుకబడిన, పేద ప్రజలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రస్తుత ప్రజా ప్రభుత్వ ప్రధాన ఆశయమని కొనియాడారు. ఇల్లే లేని నిరుపేదలకు గూడు కల్పించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ఆ దిశగానే ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వడిత్య రజిత జవహర్ లాల్, సింగిల్ విండో చైర్మన్ చనమల్ల యాదవరెడ్డి, ఉప సర్పంచ్, వివిధ వార్డుల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన గృహాలు పొందిన పేదలు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఆమలూరులో ఘనంగా ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**గుర్రంపోడు, జూన్ 1(జనంసాక్షి):** గుర్రంపోడు మండల పరిధిలోని ఆమలూరు గ్రామపంచాయతీలో ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నాడు అత్యంత వైభవంగా జరిగింది. ప్రభుత్వం నిర్మించిన ఇంద్రమ్మ ఇళ్లను లబ్ధిదారులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి మేకల రమణ సత్యనారాయణ, గ్రామ సెక్రెటరీ యాదయ్య, ఉపసర్పంచ్ బొమ్మ బాలకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరై, రిబ్బన్ కట్ చేసి గృహాలను ప్రారంభించారు.

## శ్రీనివాసపురం గ్రామపంచాయతీ కి వాటర్ ట్యాంకర్ బహుకరణ

### గ్రామ ట్యాంకర్ దాత : పారుపల్లి పూర్ణచందర్ రావు

**హుజూర్ నగర్ రూరల్, జూన్1(జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామపంచాయతీ కార్యాలయానికి గ్రామానికి చెందిన పారుపల్లి సత్యనారాయణ, జోగమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడు పారుపల్లి పూర్ణ చందర్ రావు,రాజేశ్వరి దంపతులు సోమవారం వాటర్ ట్యాంకర్ ను విరాళంగా అందజేశారు. అనంతరం గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యవర్గం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ గ్రామ ప్రజల నీటి అవసరాల నిమిత్తం సుమారు 2 లక్షల రూపాయలతో నూతన ట్యాంకర్ ను అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు , ఉప సర్పంచ్ జింకల వీరాంజనేయులు వార్డు సభ్యులు తురక గోపాలరావు, రచ్చా సంజీవగాంధీ, శాఖమూరి పాపారావు, మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, చావా వీరభద్రరావు, కట్టా హరీష్ , కట్టా సతీష్ కుమార్, అరబండి నాగేశ్వరరావు, దగ్గుబాటి నాగరాజు, నకిరకంటి అప్పారావు, జింకల వీరబాబు, సాదినేని పెద్ద రామారావు, పోతబత్తిని శ్రీనివాస్, పచ్చిపాల లక్ష్మయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి కుక్కడపు శ్రీకాంత్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచుల అరెస్టు

**కనగల్లు జూన్ 1 (జనంసాక్షి):** గ్రామపంచాయతీలలో నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం గృహ అరెస్టు చేసి కనగల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బుడమర్లపల్లి సర్పంచ్ కారింగు జానయ్య గౌడ్, డోరెపల్లి మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయుధగోని యాదయ్య గౌడ్ రేగట్టే మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య, అమ్మ గూడెం మాజీ సర్పంచ్ సింగం కోటేష్, మారుతినేని గూడెం మాజీ సర్పంచ్ బండమీది రాము పర్వతగిరి మాజీ సర్పంచ్ చనగోని రామచంద్రం, లచ్చుగూడెం మాజీ సర్పంచ్ వంగాల భాస్కర్ రెడ్డి, బుడమర్లపల్లి ఉపసర్పంచ్ కందుల రమేష్, వార్డు సభ్యులు కందుల ప్రవీణ్ శ్రీహరి, తదితరులను తమ సొంత పూచికట్టుపై విడుదల చేశారు.

## కండె చంద్రయ్య ఆకస్మిక మృతి పై ప్రముఖుల సంతాపం



**కొండమల్లేపల్లి, జూన్ 1 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని బిసి కాలనీకి చెందిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు, ప్రముఖ వ్యాపారస్తులు కండె చంద్రయ్య సోమవారం తమ స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు కండె చంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారుడు కండె శ్రీనివాస్ ను పరామర్శించి ఓదార్చారు. కండె చంద్రయ్య అకాల మృతికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో మిల్టెంట్ రాజకీయాలు చేస్తుంది

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి జూన్ 1 (జనం సాక్షి)** రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మిలిటెంట్ రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదినాం చేసే కుట్రలు చేస్తుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు, సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓ మాజీ ఎమ్మెల్యే రైలు పట్టాలు కోసి వేయండని ప్రభుత్వ భవనాలను తగలబెట్టాలని కార్యకర్తలకు పిలిపిస్తున్నాడని ఆరోపించారు, రాష్ట్రంలో ప్రజాపాలన లో ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు సక్రమంగా అందుతున్నాయని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వాన్ని అబద్దాల ప్రచారంతో బదనం చేస్తూ రాజకీయపబ్బం గడుపుకోవాలని బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నాలు చేస్తూ ప్రభుత్వాన్ని ఆ ప్రతిష్ట పాలు చేసేందుకు కుటీల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు, ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తానే స్వయంగా మోటార్లకు మీటర్లు ఫిట్ చేయము. చేస్తే గాక ఎన్నికల్లో ఓట్లు అడగకపోమని తెగేసి చెబుతున్నప్పటికీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారు అని అన్నారు, మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్తుంది అని అన్నారు, ఐకెపి సెంటర్ లో ఉన్న ప్రతి వడ్ల గింజలు కాంటాలు పెట్టి. కొనుగోలు చేయాలని కృత నిశ్చయంతో రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యులు మందుల సామెలు కలెక్టర్లను లారీ ఓనర్స్ తో మిల్లర్లతో నిరంతరం మాట్లాడి సమస్య పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు టిఆర్ఎస్ నాయకులు ఎన్ని అబద్ధాలు చెప్పినా రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని అన్నారు.

జనంసాక్షి

# తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు : మాజీ ఎంపీ నామ



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 1 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులు, ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విజయవంతంగా నడిపించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని నామ పేర్కొన్నారు. గాంధీజీ చూపిన అహింసా మార్గంలో సాగిన ఉద్యమాన్ని కేసీఆర్ ప్రజా ఉద్యమంగా మలిచి తెలంగాణ కలను సాకారం చేశారని అన్నారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లుకు అనుకూలంగా తొలి ఓటు వేసిన విషయాన్ని నామ గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిన ఆ చారిత్రక ఘట్టంలో భాగస్వామి కావడం తన అదృష్టమని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం కేసీఆర్ నాయకత్వంలో రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, గురుకుల విద్యా వ్యవస్థ విస్తరణ, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానం సాగిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నం, అమరవీరుల స్థూపం వంటి నిర్మాణాల ద్వారా ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు కేసీఆర్ కృషి చేశారని నామ పేర్కొన్నారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యమన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ప్రకటించిన 420 హామీలు, రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలులో విఫలమైందని నామ విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కరెంట్ కోతలు, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపాధి అవకాశాల కల్పన, బీసీ సంక్షేమం వంటి అంశాల్లో ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ పాలనతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టమైన దిశా నిర్దేశం కనిపించడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, అమరుల త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తూ, కేసీఆర్ పాలనలో పదేళ్లలో సాధించిన సంక్షేమ, అభివృద్ధి విజయాలను ప్రజలకు చాటి చెబుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పల్లెలో, పట్టణాల్లో ఘనంగా నిర్వహించాలని నామ కోరారు.



# గ్రంథాలయ, మహిళా భవనాలకు స్థలాన్ని ఇచ్చిన దాతలు

**బీబీనగర్ (జనంసాక్షి):**
మండలంలోని పడమటి సోమారం గ్రామంలో నిర్మించనున్న గ్రంథాలయం, మహిళా సంఘాల భవనాలకు గ్రామానికి చెందిన మిసాల బిక్షపతి మనెమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు మిసాల శ్రీనివాస్, ప్రేమ్, వెంకటేష్ తమ ఇంటి స్థలం 240 గజాలను గ్రామపంచాయతికి ఉచితంగా కేటాయించారు. దీంతో సోమవారం గ్రామస్తుల సమక్షంలో దాతలు ఇచ్చిన స్థలంలో మహిళా సంఘ భవనం, గ్రంథాలయ భవనం నిర్మించేందుకు గ్రామపంచాయతీలో తీర్మానం చేశారు. మిసల బిక్షపతి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలు, గ్రామపంచాయతి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం అంజయ్య , ఉప సర్పంచ్ తంతరపెల్లి ప్రదీప్ గౌడ్ , కార్యదర్శి వేణు గౌడ్ , వార్డు సభ్యులు ఆల్వా లింగారెడ్డి , ఆల్వా పుష్పమ్మ బాల్ రెడ్డి , దేశం శ్రీనివాస్ గౌడ్ , దాసరి నాగలక్ష్మి కృష్ణ , నూనె అమృత రాములు , ఆముదాల సదానందం , ఎండి రేష్మ ఉస్మాన్ , నాయకులు ఆల్వా బాల్ రెడ్డి, ఎర్రబోతు ఆంజనేయులు, బద్దం బిక్షపతి , ఆల్వా బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



# ఇటుక బట్టీలకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దు

## గ్రామంలో పెరుగుతున్న కాలుష్యంపై ప్రజల ఆందోళన

**ఖమ్మం రూరల్, జూన్ 01 (జనంసాక్షి):**
ఖమ్మం రూరల్ మండలంలోని ఎం. వెంకటాయపాలెం గ్రామంలో ఇటుక బట్టీల నిర్వహణకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయవద్దని గ్రామస్థులు సోమవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేగినాటి విజయ్,పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో నివాస గృహాలకు అతి సమీపంలో ఇటుక బట్టీలు నిర్వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బట్టీల నుంచి నిరంతరం వెలువడుతున్న పొగ, దుమ్ము,ధూళి కారణంగా చిన్నారులు, వృద్ధులు,మహిళలు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో బట్టీలలో అధికంగా మంటలు పెట్టడంతో దట్టమైన పొగ గ్రామమంతా వ్యాపించి కాలుష్యాన్ని పెంచుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా కురవి–మహబూబాబాద్ జాతీయ రహదారి పక్కనే ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బట్టీల నుంచి వచ్చే పొగ, దుమ్ము కారణంగా రహదారి కనిపించక పోవడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని,గతంలో కొన్ని ప్రమాదాల్లో ప్రాణనష్టం కూడా సంభవించిందని గ్రామస్థులు గుర్తు చేశారు. ఇటుక బట్టీల నిర్వహణ వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని, వ్యవసాయ భూములు, చెట్లు, పంటలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. ప్రజల ఆరోగ్యం కంటే వ్యాపార ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని,ఇప్పటికే గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఇటుక బట్టీలను తొలగించి, భవిష్యత్తులో కొత్త బట్టీలకు ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పెరుగుతున్న కాలుష్య సమస్యను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమం లో మునిగంటి భార్గవ్,వై.సందీప్, సిహెచ్.సీతారాములు, టీ.కొండల్, డి.ఉపేందర్, కే.బాబురావు, బి. రంజిత్,పి. ప్రవీణ్,చింటు,ఎన్. నాగరాజు, ఎస్.విజయ్ పి.వెంకట్ రావు, సిహెచ్.వీరబాబు, ఉపేందర్,మధు,వెంకన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- మన్మోహన్ సింగ్ సోనియా గాంధీల సమిష్టి నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రం
- ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, జూన్ 1 (జనంసాక్షి):**
ఆరు శబ్దాల సుదీర్ఘ పోరాటాలు వందలాదిమంది అమరవీరుల ఉజ్వల త్యాగాల ఫలశ్రుతిగా అఖండ భారతదేశపు 29వ రాష్ట్రంగా తెలంగాణ అధికారికంగా ఆవిర్భవించిన చారిత్రాత్మక రోజును గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా ఉపాధ్యక్షుడు మేకల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నిధులు, నీళ్లు, నియామకాలు అనే నినాదంతో సాగిన తెలంగాణ ప్రజా ఉద్యమం ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద శాంతియుత, ప్రజాస్వామ్య పోరాటాలలో ఒకటిగా నిలిచిందన్నారు. భౌగోళికంగా, రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు సాధించిన తెలంగాణ గడ్డ జూన్ 2వ తేదీన నూతన శకానికి నాంది పలికిందన్నారు ఈ సుదీర్ఘ ప్రస్థానంలో జరిగిన పోరాటాలు, చారిత్రక ఘట్టాలు ఎంతో విలువైనదన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అనేది కోట్లాది మంది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక. 1956లో ఆంధ్ర ప్రాంతంతో తెలంగాణను విలీనం చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటు చేసినప్పటి నుండి ప్రాంతీయ అసమానతలు, హక్కుల హరణకు వ్యతిరేకంగా తెలంగాణ గడ్డపై నిరంతర పోరాటాలు సాగాయని ఆ సుదీర్ఘ అన్యాయాలను ఎదిరించి తమ స్వంత భౌగోళిక సరిహద్దులతో స్వయంపాలనను సాధించుకున్న చారిత్రాత్మక విజయమే ఈ ఆవిర్భావ దినోత్సవం అని అన్నారు. ఎన్నో ఏళ్ల సుదీర్ఘ పోరాటం, త్యాగాల ఫలితంగా సాధించుకున్న ఈ ప్రత్యేకమైన రోజున తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ ఈ ఆవిర్భావ దినోత్సవం ఆనందాన్ని, ప్రగతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. పదకొండేళ్ల క్రితం మన్మోహన్‌సింగ్, సోనియాగాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం పురుడుపోసుకుందన్నారు. కోట్ల మంది ప్రజల ఆశలు, కలలకు కాంగ్రెస్ ఒక రూపాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, కాంగ్రెస్ అధిష్టానానికి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ఐ ఎన్ టి యు సి కార్మిక సభ్యులకు, కవులు కళాకారులు పత్రికా మీడియా అన్ని వర్గాల సకల జనులకు సమస్త ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# వివోఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సబ్ కలెక్టర్కు వినతి పత్రం అందజేత




**కల్లూరు జూన్ 1(జనంసాక్షి)**
ఐకెపి వివో ఏలుగత 14 రోజులుగా చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు ఐకెపి వివో ఏలు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. కనీస వేతన చట్టం అమలు పరచాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని వివో ఏల ఖాతాలో వేతనాలు నేరుగా జమ చేయాలని గ్రేడింగ్ విధానం రద్దు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేసినట్లు వివో ఏలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఐకెపి వివో ఏ ల అధ్యక్షురాలు వేము నాగమణి కార్యదర్శి నీలవేణి నాయకులు వెంకట్రావమ్మ రజిత కళావతి మాధవి మరియమ్మ కృష్ణవేణి సహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దబావి (చాకంపల్లి)లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

## లబ్ధిదారుల ఇళ్లకు రిబ్బన్ కట్ చేసిన సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు!





**మోటకొండూరు, జూన్ 01 (జనంసాక్షి):** మోటకొండూరు మండల పరిధిలోని పెద్దబావి (చకంపల్లి) గ్రామంలో అర్హులైన నిరుపేదల సొంతింటి కల సాకారమవుతోంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నాడు అత్యంత కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు పాల్గొని, లబ్ధిదారులు వేల్పుల లావణ్య - సురేష్ నూతన ఇందిరమ్మ ఇళ్లకు రిబ్బన్ కట్ చేసి పాలు పొంగించి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసం ఏర్పడటం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా గ్రామ పాలకవర్గం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. సొంతింటి కల నెరవేరినందుకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు జల్తా రాజు, బండ రజిని, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాపిడి ఉపేందర్, ముఖ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల్లో పాల్గొన్న సర్పంచులు



**బీబీనగర్ (జనంసాక్షి):** మండలంలోని బీబీనగర్, రాఘవాపురం, గూడూర్, రాముని గుండ్ల తండా, రహీం ఖన్ గూడెం, ముగ్ధంపల్లి, రుద్రవెల్లి, రాయిరావ్ పేట, మహదేవ పురం, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల్లో సోమవారం ఆయా గ్రామాల సర్పంచులు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కటింగ్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సర్పంచులను ఇందిర ఇళ్ల లబ్ధిదారులు సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ డీఈ నాగేశ్వరరావు, ఏఈ గీత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ శ్యామ్ గౌడ్, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, సర్పంచులు పంజాల శ్రీనివాస్, సిద్ధ గౌని శ్రీకాంత్ గౌడ్, బింగి అలివేల్లు మంగ శ్రీనివాస్, బానోత్ గోపి నాయక్, బొర్ర రమేష్, నవ్య శృతి అరవింద్, శిగ నరేష్, ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక - ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య





**యాదగిరిగుట్ట జూన్ 1 (జనంసాక్షి)** ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్ల" కార్యక్రమంలో భాగంగా జూన్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది.ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట పట్టణంలోని ఆరో వార్డులో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య , అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు కలిసి ఘనంగా ప్రారంభించారు.యాదగిరిగుట్ట మండలం ఆరో వార్డుకు చెందిన లబ్ధిదారులు రాహుల్ - మాలతి, సుధగాని సంధ్య - నాగేష్ కుటుంబాల ఇందిరమ్మ ఇళ్లలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేయించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు అందజేసి, పాలు పొంగించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, పేద ప్రజలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హత కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.పేద ప్రజలకు సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో "ఇందిరమ్మ ఇళ్ల" పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పిస్తున్నామని తెలిపారు.ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. లబ్ధిదారులు సంతోషంగా కొత్త ఇంటిలో జీవనం ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు, మహిళలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 7వ తేదీ లోపు గురుకుల విద్యాలయాల్లో చేరాలి

**బీబీనగర్ (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియలో ఎంపికైన విద్యార్థులు తమకు కేటాయించ బడిన కళాశాలల్లో ఈ నెల 7వ తేదీ లోపు చేరాలని యాదాద్రి భువనగిరి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల, వలిగొండ, బీబీనగర్ ప్రిన్సిపల్ రూప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్‌కు సంబంధించి సమాచారం అందుకున్న విద్యార్థులు నిర్ణీత గడువులోగా కళాశాలలో చేరి తమ ప్రవేశాన్ని నిర్ధారించుకోవాలని,.గడువు తేదీ అనంతరం ప్రవేశాల విషయంలో సంస్థ నిబంధనలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

# మార్గదర్శకాలు లేకుండానే జీతాల్లో కోత అన్యాయం: డీ.టీ.ఎఫ్



**తుంగతుర్తి జూన్ 1 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లో ఎలాంటి మార్గదర్శకాలు ఇవ్వకుండానే హెల్త్ కార్డుల పేరుతో మే నెల వేతనంలో 1.5 శాతం కోత విధించడం అన్యాయమని డి టి ఎఫ్ తుంగతుర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు కే నవీన్ ప్రసాద్, బి వెంకట మల్లు అన్నారు, సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికి ప్రభుత్వం 5డీఏ ల బకాయి12 శాతానికి పైగా ఉన్నది అన్నారు , ప్రభుత్వం కొత్త పిఆర్సి ఊసే ఎత్తడం లేదని ఇప్పుడు హెల్త్ కార్డుల పేరుతో వేతనాలలో కోత విధిస్తామని చెప్పడం సరైన నిర్ణయం కాదని అన్నారు, ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, హెల్త్ కార్డుల విషయంలో తక్షణమే ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆమోదయోగ్యమైనటువంటి మార్గదర్శకాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలి

## మోటకొండూరు ఎంపీడీవో ఆఫీస్ ముందు సీఐటీయూ ధర్నా!



**మోటకొండూరు, జూన్ 01(జనంసాక్షి):** గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని, వారికి కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని సీఐటీయూ జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం మోటకొండూరు మండల ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం తమ న్యాయమైన సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో ఇందిరా కి సమర్పించారు.ఈ సందర్భంగా కొల్లూరి ఆంజనేయులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12,790 గ్రామపంచాయతీల్లో 60 వేల మందికి పైగా కార్మికులు రాత్రింబగళ్లు సేవలందిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఏళ్ల తరబడి పనిచేసినా ఉద్యోగ భద్రత లేకపోవడం శోచనీయమన్నారు. వీరికి పర్మినెంట్ హోదా కల్పించి, పీఎఫ్ , ఈఎస్ఐ , ప్రమాద బీమా లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన ప్రకారం కార్మికుల వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని, వారిని రెండవ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ లో నమోదు కాని కార్మికుల పేర్లను తక్షణమే నమోదు చేయాలన్నారు. మల్టీపర్పస్ పేరుతో కార్మికులతో నైపుణ్యం లేని పనులు చేయించడం వల్ల వారు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్లు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించకపోవడం, వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించకపోవడం వల్ల ఇటీవల జరిగిన ప్రమాదాల్లో కార్మికులకు ఎలాంటి నష్టపరిహారం అందని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీపీ కార్మికులను ఆదుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కోసంగి పరమేశ్వర్, బోగారం వీరస్వామి, బొట్ల గణేష్, పానుగంటి లక్ష్మీ నరసయ్య, బొట్ల మైసయ్య, బోగారం చంద్రమ్మ, కొంపెల్లి ఎల్లమ్మ, బొట్ల లలిత, వంగపల్లి ఉపేంద్ర, వంగపల్లి ఈరమ్మ మరియు మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి యువకుడి మృతి



**ములకలపల్లి జూన్ 1 జనంసాక్షి:** చౌటిగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ కు గురైన కీసరి నవీన్ అనే యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ఆ ప్రాంతంలో విషాదచాయలు అలముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కీసరి నవీన్ తన ఇంట్లో విద్యుత్ మరమ్మత్తులు చేస్తుం డగా ఒక్కసారిగా తీవ్రమైన విద్యుత్ షాక్ తగిలింది. వెంటనే కుటుంబసభ్యులు గమనించి, నవీన్ ను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన వైద్యం కోసం పాల్వంచకు తరలిస్తుండగా, మార్గ మద్యంలో నవీన్ తుదిశ్వాస విడిచాడు. నవీన్ అకాల మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర శోకసముద్రం లో మునిగిపోయారు. మృతుడికి భార్య కాలిక, కుమార్తె రియన్షి, కుమారుడు శివ సాల్విన్ ఉన్నారు. తండ్రిని కోల్పోయిన ఆ చిన్న పిల్లలు రోదిస్తున్న తీరు చూస్తుంటే అక్కడున్న వారిని సైతం కంటతడి పెట్టించింది. స్థానికంగా ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్నివీర్ ఆర్మీలో ఎంపికైన జనార్ధన్‌కు ఘన సన్మానం



**అన్నపురెడ్డిపల్లి, మే 31 (జనంసాక్షి)**
అగ్నివీర్ ఆర్మీలో ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచిన పెంట్లం గ్రామానికి చెందిన యువకుడు బత్తుల జనార్ధన్‌కు గ్రామ ప్రజలు ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కారం శివ ఆధ్వర్యంలో జనార్ధన్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కారం శివ మాట్లాడుతూ, దేశ సేవకు అంకితభావంతో అగ్నివీర్ ఆర్మీలో ఎంపిక కావడం గొప్ప విషయమని, జనార్ధన్ సాధించిన విజయం గ్రామానికి గౌరవం తీసుకొచ్చిందని అన్నారు. కృషి, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించిన ఆయన గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. జనార్ధన్ భవిష్యత్తులో దేశ రక్షణలో విశిష్ట సేవలు అందిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ గ్రామ యువత సభ్యులు, పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.అగ్నివీర్‌గా ఎంపికైన జనార్ధన్ విజయంతో పెంట్లం గ్రామం గర్వపడుతోందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## జె.ఈ.ఈ అడ్వాన్స్ ఫలితాలలో తొలి అడుగులోనే విజయదుంధుభి మ్రోగించిన స్టెమ్‌స్పార్క్ కాలేజ్ విద్యార్థులు

**ఖమ్మం, (జనంసాక్షి) :**



స్థానిక శ్రీనగర్ కాలనిలోని స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు జె.ఈ.ఈ. అడ్వాన్స్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభతో మంచి ర్యాంకులను సాధించి విజయదుంధుబి మ్రోగించారు. స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే జె.ఈ.ఈ. అడ్వాన్స్ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే బి.అవినాష్ (172 ర్యాంక్), జె.అంజలి(748 ర్యాంక్), సి.హెచ్.వెంకట సాయి పవన్ (4828 ర్యాంక్) మరియు బి.ప్రవీణ్ (5609 ర్యాంక్)లను సాధించి విజయఢంకా మోగించడం జరిగింది.ఈ సందర్భంగా స్టెమ్‌స్పార్క్ కాలేజ్ డైరెక్టర్ శ్రీ కొండా శ్రీధర్‌రావు గారు అత్యధిక ర్యాంకులను సాధించిన విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్‌కు వారి లక్ష్యాలను సాధించడానికి స్టెమ్‌స్పార్క్ కాలేజ్ ఒక వారధిగా ఉంటుందని తెలియజేసారు. జె.ఈ.ఈ. మెయిన్స్, అడ్వాన్స్ మరియు ఎంసెట్ వంటి ప్రతిష్ఠాత్మక పోటీ పరీక్షలలో విజయాలను సాధించి ఐ.ఐ.టి., యన్.ఐ.టి మరియు ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ కాలేజీలలో అత్యధిక సీట్లు సాధించడమే లక్ష్యంగా తక్కువ మంది విద్యార్థులతో అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీని సమకూర్చి నిరంతర పర్యవేక్షణతో అత్యద్భుతమైన ఫలితాల సాధనకు క షి చేస్తున్నామని తెలియచేసినారు.ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బ ందం మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించినారు.

## జేఈఈ అడ్వాన్స్డ్‌లో ఖమ్మం విద్యార్థి ప్రతిభ

**ఖమ్మం, (జనంసాక్షి) :**



ఖమ్మం నగరానికి చెందిన కిలారు పన్విక్ చౌదరి జేఈఈ అడ్వాన్స్డ్-2026లో ప్రతిభ చాటాడు. జనరల్ కేటగిరీలో ఆల్ ఇండియా 147వ ర్యాంకు సాధించి జిల్లాకు గర్వకారణం గా నిలిచాడు. అలాగే జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా 1251వ ర్యాంకు, టీజీ ఈఏపీసెట్‌లో 14వ ర్యాంకు సాధించాడు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన పన్విక్ తల్లి స్వాతి ఎస్‌బీఐలో ఉద్యోగిగా పనిచేస్తుండగా, తండ్రి నాగేశ్వరరావు ఖమ్మంలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి వరకు ఖమ్మంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో చదివిన పన్విక్, భవిష్యత్తులో కంప్యూటర్ ఇంజినీర్‌గా ఎదిగి ప్రముఖ సంస్థలో ఉద్యోగం సాధించడమే లక్ష్యమని తెలిపాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య విద్యార్థిని అభినందించారు. ఒత్తిడిలేని విద్యా విధానంతోనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.

## బాసర ఐఐటి లో సీటు సాధించిన లక్ష్య స్కూల్ విద్యార్థినులు




**పెనుబల్లి జూన్ 1( జనంసాక్షి)**
పెనుబల్లి మండలం వి ఎం బంజర్ లక్ష్యా టాలెంట్ స్కూల్ విద్యార్థినులు బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించారు. లక్ష్య టాలెంట్ స్కూల్లోచదువు కున్న తోటపల్లి శ్రీ విజ్ఞాత, ఇమ్మడి సుస్మిత, టెన్త్ లో మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం తోపాటు బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సంపాదించడంతో పాఠశాల కరస్పాండెంట్ పాలగాని ఈశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు ఇద్దరు విద్యార్థినులను అభినందించారు. మా స్కూల్లో చదువుకుంటూ టెన్త్ లో మండల స్థాయిలో ర్యాంకులు సాధించడమే కాకుండా బాసరలో సీటు సంపాదించి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గర్వపడే విధంగా విద్యారంగంలో ముందుకు సాగుతున్న మా విద్యార్థుల పట్ల మాకు ఎంతో గర్వంగా ఉందని కరస్పాండెంట్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థుల, విద్యాభివృద్ధికి వారి ఉన్నత స్థాయి ఎదుగుదలకు మరింత కృషి చేస్తామని ఈశ్వర్ తెలియజేశారు.



## బ్యాంకు సేవలు అందించడంలో ఉమేష్ కృషి అభినందనీయం

**మధిర, జూన్ 01 (జనంసాక్షి):**
బ్యాంకింగ్ సేవలను సామాన్య, మధ్యతరగతి, వ్యాపార వర్గాల వారికి అందించడంలో సిరిపురం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఉమేష్ యాదవ్ కృషి అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎస్బిఐ సిరిపురం బ్రాంచ్ మేనేజర్ గా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఉమేష్ యాదవ్ ను సోమవారం ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుకు వచ్చే సామాన్య మధ్యతరగతి వ్యాపార వర్గాల వారికి బ్యాంకింగ్ సేవల గురించి తెలియజేస్తూ వారికి ప్రయోజనం కలిగించేలా రుణాలు ఇప్పించడం బ్యాంకు ఆదాయం పెంచేలా ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. అంకిత భావంతో పనిచేసే ఉమేష్ వేరే ప్రాంతానికి బదిలీ కావడం ఖాతాదారులకు బాధాకరమైన విషయం అయినప్పటికీ విధి నిర్వహణలో బదిలీలు సహజమన్నారు. బదిలీపై వెళ్లిన బ్రాంచ్ లో కూడా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ మరింత పేరు తెచ్చుకోవాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు, బ్యాంకు కన్సల్టెంట్ సాంబశివరావు, వీర బ్రహ్మాచారి, తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, బ్యాంకు ఉద్యోగులు షేక్ అమీద్, నరేందర్ రెడ్డి, సి ఎ దివ్వెల రాజు కోటి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యులపై చర్య తీసుకోవాలి
### సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 1 (జనంసాక్షి)**
ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి అత్యవసర వైద్యం కోసం ఖమ్మం వివిధ ప్రాంతాల నుండి నుండి అనేకమంది పేదలు. అనారోగ్యంతో, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ కు వస్తున్న పరిస్థితి ఉన్నది. కానీ ఒక చిన్నారి అనారోగ్యం గురై ఆక్సిజన్ కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులకు రావడం వల్ల వైద్యుల నిర్లక్ష్యం వల్ల చిన్నారి చేయి ని తీసేసిన పరిస్థితి ఉన్నది ఇది సభ్య సమాజం తల దించుకునే విధంగా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీనిపైన జిల్లాలో ఉన్న పై అధికారులు స్పందించి విచారణ జరిపించి ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం నగర కార్యదర్శి శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ వైద్యరంగం అస్తవ్యస్తంగా ఉన్నదని తెలియజేసినారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి శిశువు చెయ్యి పోవటానికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి తక్షణమే కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన పేద దంపతుల శిశువుని అంగవైకల్యం చేసిన ప్రభుత్వం.తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆ పేద కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారంగా ఇవ్వాలని, పి. శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## భూదాన్ పోచంపల్లికి నూతన ఎంపీడీవోగా మల్లం విజయ బాధ్యతల స్వీకరణ

**భూదాన్ పోచంపల్లి, జూన్ 1 (జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి మండల నూతన ఎంపీడీవోగా మల్లం విజయ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.



## మధిర మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సామ్యూల్ బెన్డిక్ట్. ఇస్రాయిల్ పాల్



**మధిర, జూన్ 01 (జనంసాక్షి)**
మధిర నూతన కమిషనర్ గా సోమ వారం బాధ్యతలు చేపట్టిన శామ్యూల్ బెన్డిక్ట్ ఇస్రాయిల్ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతను ఇల్లందులపాడు గ్రామంలో స్వయంగా పూల బొకేతో మర్యాదపూర్వకంగా కలిశారు.

## బాధ్యులపై చర్య తీసుకోవాలి : సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 1 (జనంసాక్షి)**



ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి అత్యవసర వైద్యం కోసం ఖమ్మం వివిధ ప్రాంతాల నుండి నుండి అనేకమంది పేదలు. అనారోగ్యంతో, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ కు వస్తున్న పరిస్థితి ఉన్నది. కానీ ఒక చిన్నారి అనారోగ్యం గురై ఆక్సిజన్ కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులకు రావడం వల్ల వైద్యుల నిర్లక్ష్యం వల్ల చిన్నారి చేయి ని తీసేసిన పరిస్థితి ఉన్నది ఇది సభ్య సమాజం తల దించుకునే విధంగా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీనిపైన జిల్లాలో ఉన్న పై అధికారులు స్పందించి విచారణ జరిపించి ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం నగర కార్యదర్శి శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది జిల్లాలోముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ వైద్యరంగం అస్తవ్యస్తంగా ఉన్నదని తెలియజేసినారు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి శిశువు చెయ్యి పోవటానికి కారణమైన వైద్యులను సస్పెండ్ చేసి తక్షణమే కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది.ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన పేద దంపతుల శిశువుని అంగవైకల్యం చేసిన ప్రభుత్వం.తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆ పేద కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారంగా ఇవ్వాలని, పి. శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సర్పంచ్‌ల సమష్టి కృషి ఫలితం నేటి నుండి మిర్యాలగూడ

## తిప్పర్తి బస్సు సర్వీస్ ప్రారంభం




○కృపాకర్, నాగరాజు, దశరథ, నాగిరెడ్డిల చొరవతో తీరిన రవాణా కష్టాలు

○ఉదయం, సాయంత్రం ట్రిప్పులు హర్షం వ్యక్తం చేస్తున్న ఐదు గ్రామాల ప్రజలు

**మాడుగులపల్లి, జూన్ 01 ( జనంసాక్షి):**
పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది రవాణా సౌకర్యం లేక నిత్యం ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంతాల ప్రయాణ కష్టాలను తొలగిస్తూ మిర్యాలగూడ ఆర్టీసీ డిపో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు సోమవారం (ఈరోజు) నుండి మిర్యాలగూడ డిపో నుంచి కనేకల్ మీదుగా తిప్పర్తికి ప్రత్యేక బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సర్వీస్ ప్రతిరోజూ ఉదయం ఒక ట్రిప్పు, సాయంత్రం ఒక ట్రిప్పు చొప్పున నడుస్తుందని అధికారులు స్పష్టం చేశారు ఈ బస్సు సర్వీస్ పునరుద్ధరణ వెనుక స్థానిక ప్రజాప్రతినిధుల సమష్టి కృషి దాగి ఉంది గ్యారకొండపాలెం సర్పంచ్ కృపాకర్,కనేకల్ సర్పంచ్ నాగరాజు, ధర్మాపురం సర్పంచ్ దశరథ , గోపాలపురం సర్పంచ్ నాగరాజు,మాచినపల్లి సర్పంచ్ నాగిరెడ్డి లు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు తమ పరిధిలోని గ్రామస్తులు, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, నిత్యం పట్టణాలకు వెళ్లే ఉద్యోగులు పడుతున్న రవాణా ఇబ్బందులను వీరంతా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ఐదు గ్రామాల సర్పంచ్‌లు ఉమ్మడిగా, సమష్టిగా డిపో అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే ఈ బస్సు సర్వీస్ సాధ్యమైందని సర్పంచ్‌లు తెలిపారు స్థానిక ప్రజాప్రతినిధుల పట్టుదలతోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు కొనియాడుతున్నారు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న బస్సు సర్వీస్ సమస్యను పరిష్కరించి, బస్సును అందుబాటులోకి తెచ్చిన మిర్యాలగూడ డిపో అధికారులకు గ్యారకొండపాలెం, కనేకల్, ధర్మాపురం, గోపాలపురం, మాచినపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, ప్రత్యేక శ్రద్ధతో అధికారులను ఒప్పించి బస్సు నడిపించడంలో కీలక పాత్ర పోషించిన ఐదు గ్రామాల సర్పంచ్‌లు కృపాకర్, నాగరాజు, దశరథ, నాగిరెడ్డిలకు పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కల్పించిన ఈ రవాణా సదుపాయాన్ని గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున వినియోగించుకుని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు.




## భూస్వాముల పెత్తందారీతనంపై పోరాడిన యోధుడు.

**వర్ధూరులో కామ్రేడ్ గట్టికొప్పుల లింగయ్య 5వ వర్ధంతి ఘనంగా నివాళులు**

**మోటకొండూరు, జూన్ 01 (జనంసాక్షి):**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన వీరుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కీర్తిశేషులు కామ్రేడ్ గట్టికొప్పుల లింగయ్య 5వ వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని వర్టూరు గ్రామంలో సోమవారం ఘనంగా జరిగాయి. భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ, మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం ముఖ్య అతిథిగా హాజరై, లింగయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి అశ్రునయనాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాదగాని మాణిక్యం మాట్లాడుతూ.. బడుగు, బలహీన, నిరుపేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా జీవించిన కామ్రేడ్ లింగయ్య.. 1946–1951 మధ్య కాలంలో తన 18 సంవత్సరాల చిన్న వయస్సులోనే కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై సభ్యత్వం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ సెక్రెటరీ సుదగాని వెంకన్న, గట్టికొప్పుల సరిత, మచ్చేందర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, మంచాల రాధమ్మ, పశువుల నరసింహ, సుదర్శన్, పల్లె శ్రీనివాస్, కర్ర సిద్దులు, నల్ల రాములు, గువ్వ వెంకన్న, పువ్వా కమలమ్మ, ఉప సర్పంచ్ మోర శ్రీనివాసరెడ్డి, నోముల మహేందర్, గట్టికొప్పుల లక్ష్మీనారాయణ, గట్టికొప్పుల అమరేందర్, గట్టికొప్పుల శ్రీనివాస్, గట్టికొప్పుల మల్లయ్య, కుటుంబ సభ్యులు గువ్వ సిద్దులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో 'రేస్' విజయభేరి

**ఆల్ ఇండియా ర్యాంకులతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**

**కోదాడ,( జనంసాక్షి):**




దేశవ్యాప్తంగా ఐఐటీలలో ఇంజనీరింగ ప్రవేశాల కొరకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఎంట్రన్స్ ఫలితాలు సోమవారం ప్రకటించారు. ఈ ఫలితాలలో రేస్ ఐఐటి అకాడమీ' విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు. కళాశాలకు చెందిన ఎల్.శశిరేఖ 1196, కర్ణ కార్తికేయరాజ్1539,ఎం. చరణ్ సాయి గౌడ్ 3581, పి.చాముండేశ్వరి 3809, సిహెచ్ భాను శంకర్ 4539,ఐ. కృష్ణ చరణ్5961, ఎం సంజయ్ సిద్ధార్థ 7224, డి. విజయ్ చరణ్ 11107 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ అధ్యాపక బృందం అందించిన అత్యుత్తమశిక్షణ, ప్రతిరోజూ నిర్వహించిన,మాక్ టెస్ట్‌లు, మరియు విద్యార్థుల నిరంతర శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైంది అని కొనియాడారు. జేఈఈ మెయిన్స్ తరహాలోనే అడ్వాన్స్‌డ్‌లోతమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు విద్యా సంస్థ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

### ఘనంగా సేవా కార్యక్రమాలతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మునుగోడు జూన్ 1, (జనంసాక్షి)**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సేవా కార్యక్రమాలతో తన 59వ పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. కుటుంబ సభ్యులు నియోజకవర్గ సభ్యులతో కలిసి వివిధ సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి, అతని సతీమణి లక్ష్మి క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో 59 మొక్కలను నాటారు. ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి రోజంతా ఆనందంగా గడిపారు ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. క్యాంప్ ఆఫీస్ హాల్లో భారీ స్థాయిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు. స్థానిక యువత పాల్గొని రక్తదానం చేశారు. ఆయన పుట్టినరోజు వేడుకలకు వేద పండితులు హాజరై ఆశీర్వాదాలు అందించారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ లో భాగంగా రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి వచ్చినప్పుడు చేసిన హామీల మేరకు మంత్రివర్గంలో ఎంపిక అవుతారని ఆయన ఆశాభావంతో ఉన్నట్టు సమాచారం. ఈ సందర్భంగా పలువురు పార్టీ ప్రతినిధులు ఆయన చేసిన ప్రజాసేవ పట్ల అంకిత భావాన్ని ప్రశంసిస్తూ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



## నేడు ధర్వేశిపురం అమ్మవారి ఆలయం వద్ద టెండర్ల ప్రకటన

**కనగల్లు, జూన్ 1 (జనంసాక్షి)**

నేడు ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద 2026–2027 సంవత్సరానికి గాను వస్తువుల సరఫరా మరియు వివిధ పనుల నిర్వహణకు గాను ఆసక్తిగల అభ్యర్థుల నుండి లే కొటేషన్ టెండర్లను ప్రకటించనున్నట్లు ఆలయ కార్యనిర్వానదికారి అంబటి నాగిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈవో నాగిరెడ్డి టెండర్లకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ చల్వ పందిర్లు (తడకలు) డిపాజిట్ 5 వేలు, మల్టీ కలర్స్ ప్లెక్సీలు, బ్యానర్స్ (ప్రింటింగ్ తో సహా) డిపాజిట్ 3 వేలు, కిరాణా సామాగ్రి సరఫరా (పూజ, అన్నదానముకు) డిపాజిట్ 5 వేలు, ఎలక్ట్రికల్ డెకరేషన్ డిపాజిట్ 5 వేలు, (సంవత్సరమునకు), ప్రింటింగు, అర్జిత సేవల, పూజా పుస్తకములు, డిపాజిట్ 5 వేలు, అమ్మవారి వస్త్రాములు, వీఐపీల కండువాలు డిపాజిట్ 3 వేలు, రంగులు, సున్నాలు డిపాజిట్ 5 వేలు, ఎలక్ట్రికల్ సామాగ్రి, నీటి సౌకర్యం సామాన్ల సరఫరా డిపాజిట్ 5 వేలు, మైక్, డిజిటల్ సౌండ్ డిపాజిట్ 3 వేలు, పూల డెకరేషన్ డిపాజిట్ 5 వేలు, టెంట్ హౌస్, వైట్ పెండల్స్, డిపాజిట్ 5 వేలు లాంటివి వాటికి ఏదేని జాతీయ బ్యాంకులో డీడీలు చెల్లుబాటు అయ్యే విధంగా ఎల్లమ్మ దేవస్థానం పేరున తీయాలని తదుపరి టెండర్ల ప్రకటన ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు మరిన్ని వివరాల కోసం ధర్వేశిపురం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. టెండర్ల నియమ నిబంధనలు దేవదాయ ధర్మదాయ శాఖ సూచనల మేరకే కొనసాగించబడతాయని ఈవో పేర్కొన్నారు.



## నిరుపేదలకు వరంగా మారిన 'ఇందిరమ్మ ఇండ్లు'..

**నాంచారిపేటలో ఇండ్ల ప్రారంభోత్సవం!**
**రెండో విడతలో మరో 40 ఇండ్లు మంజూరు చేయాలని సర్పంచ్ బెల్లి మల్లేశం డిమాండ్!**

**మోటకొండూరు, జూన్ 1 (జనంసాక్షి):**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సమాజంలోని నిరుపేదలకు ఒక గొప్ప వరంగా మారిందని నాంచారిపేట గ్రామ ప్రజాప్రతినిధులు కొనియాడారు. మండల పరిధిలోని నాంచారిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేశం మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు కల్లూరు సత్యనారాయణ లు రిబ్బన్ కట్ చేసి ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాంచారిపేట గ్రామంలో మొదటి విడత కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు దాదాపు పూర్తి కావచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూనే.. గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలు ఇంకా చాలా మంది ఉన్నారని గుర్తు చేశారు. కాబట్టి అర్హులైన మిగతా లబ్ధిదారుల కోసం నాంచారిపేట గ్రామానికి రెండో విడతలో భాగంగా మరో 40 ఇండ్లను మంజూరు చేయాలని వారు ఈ వేదిక ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ అధికారిక కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఉప సర్పంచ్ గంధమల్ల రేణుక, వార్డు సభ్యులు కప్పే సబిత, గంధమల్ల స్వప్న, గందమల్ల లక్ష్మి, పోతగాని వెంకటేశ్వర్లు, వరికుప్పల కవి గ్రామపంచాయతీ కారోబార్ గంధమల్ల బిక్షపతి, జీపీ సిబ్బంది గంధమల్ల రవి, కోళ్ల రేణుక మరియు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 1 (జనంసాక్షి)**
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ గెలుచుకున్న ఆనందంలో ఖమ్మం నగరంలో అర్థరాత్రి రోడ్లపై హద్దుమీరి ప్రవర్తించిన యువకులపై సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకునట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.గత రాత్రి ఖమ్మం జడ్పీ సెంటర్లో కొంతమంది యువకులు రోడ్లపైకి వచ్చి మోటార్ సైకిల్ పై త్రిబుల్ రైడింగ్, విన్యాసాలు చేస్తూ చక్కర్లు కొడుతూ సైలెన్సర్ల మోతతో రోడ్లపై వెళ్లే ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలిగించి టపాసులు కాలుస్తూ ప్రజలకు భయాందోళన గురి చేసిన ఏడుగురు యువకుల పై సిటీ పోలీస్ పబ్లిక్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఐదు మోటర్ సైకిల్ లను సీజ్ చేసినట్లు తెలిపారు. పుట్టినరోజు పేరిట, పార్టీలు చేసుకుంటూ అర్ధరాత్రి సమయాల్లో నగరంలో తాగి రోడ్లపై ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కేసులు నమోదు చేయడం తప్పవని అన్నారు. చదువుకునే యువత కేసుల్లో ఇరుకుంటే భవిష్యత్తులో ఎలాంటి ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలు రాకుండా పోతాయని, తల్లిదండ్రులు కూడా పిల్లల్ని రాత్రి పది గంటల తర్వాత బైక్ లు ఇచ్చి బయటకు పంపవద్దని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మైనర్ యువకులకు 2 వీలర్స్ ఇస్తే తండ్రి లేదా వాహన యజమాని పై కేసులు నమోదు అవుతాయని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## అనారోగ్యంతో మనస్తాపం రైతు ఆత్మహత్య



**గుర్రంపోడు,, జూన్ 1, (జనంసాక్షి)**
గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, మనస్తాపంతో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. కొప్పోలు గ్రామానికి చెందిన కన్నెబోయిన సైదులు (35) వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. గత రెండేళ్లుగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఎన్ని మందులు వాడినా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెందాడు.ఈ క్రమంలో గత నెల 30న మధ్యాహ్నం తన చేను వద్దకు వెళ్లిన సైదులు.. బెండ తోట కోసం తెచ్చిన పురుగుల మందు తాగాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన ఆయన తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు వెంటనే నల్లగొండ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 11:40 గంటలకు పరిస్థితి విషమించి మృతి చెందాడు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న సైదులు మరణించడంతో భార్య పద్మ, ఇద్దరు కుమారులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడి కుమారుల్లో ఒకరు ఎనిమిదో తరగతి, మరొకరు ఏడో తరగతి చదువుతున్నారు. తండ్రి మరణంతో ఆ పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుడి భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో ప్రోటోకాల్ వివాదం

- సర్పంచ్ ను కాదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గృహప్రవేశం,రిబ్బన్ కట్ చేయడంపై నెలకొన్న వివాదం
- తీవ్ర అవమానానికి గురైన బీఆర్ఎస్ మహిళా సర్పంచ్..
- సర్పంచ్ భర్త పై చేయి చేసుకున్న కాంగ్రెస్ నాయకులు
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సర్పంచ్





**బీబీనగర్ (జనంసాక్షి):** బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం నెలకొంది. ప్రోటోకాల్ ప్రకారం గ్రామ సర్పంచ్ కొలను వాణి కృష్ణారెడ్డి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొనగా అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ పక్కనే ఉన్న తనను కాదని రిబ్బన్ కట్ చేయడంతో ప్రోటోకాల్ వివాదం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్ వాణి కృష్ణారెడ్డి లతోపాటు ఇతర నాయకులు ప్రోటోకాల్ పాటించకుండా గ్రామ సర్పంచి అయిన ఒక మహిళను అవమానించడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. దీంతో కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుల మధ్య గొడవ చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఇరు వర్గాల నాయకులు దూషణలకు దిగుతూ ఒకరిపై ఒకరు చేయి చేసుకున్న పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ నాయకులు ఒకరు సర్పంచ్ భర్త కృష్ణారెడ్డి పై చేయి చేసుకోవడంతో గొడవ పెద్ద దయింది. దీంతో బిఆర్ఎస్ నాయకులు ప్రోటోకాల్ వివాదం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, సర్పంచ్ భర్త తమపై దాడి చేశాడని కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అలాగే ఫోటో కాల్ పై ప్రశ్నించినందుకు తమ భర్తపై అకారణంగా దాడి చేశారని ప్రోటోకాల్ విషయాన్ని కలెక్టర్కు ఫిర్యాదు చేసేందుకు వెళితే కాంగ్రెస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కలెక్టరేట్కు వెళ్లనివ్వకుండా మధ్యలోనే పోలీసులచే అరెస్టు చేయించి స్టేషన్ కు తరలించి నా భర్తతో పాటు మరో బీఆర్ఎస్ నాయకుడిని పోలీసులచే కొట్టించారని సర్పంచ్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో సొంతింటి కల తీరుతుంది

### డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చందూరు, జూన్ 1 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక గృహ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,00,000 గృహ ప్రవేశ వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.అట్టి ప్రణాళికలో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో మంజూరు కాబడిన 186 ఇండ్లలో 138 ఇండ్లు వివిధ దశలలో నిర్మాణములో ఉన్నవి. అందులో ఈ రోజు అనగా తేది: 01.06.2026 న 61 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాబడి గృహ ప్రవేశ కార్యక్రమాలు చండూరు మున్సిపాలిటీలోని చండూరు, అంగడిపేట మరియు లకినేనిగుడెం పరిధిలో పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ... పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు ఈ సందర్భంగా గృహ ప్రవేశం చేసిన దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి గృహ ప్రవేశ కార్యక్రమముకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం గారు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు శ్రీమతి జెల్ల ధనమ్మశ్రీనివాస్, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్ కో-ఆప్షన్ సభ్యులు గౌరవ కల్లెట్ల చంద్రకళ మారయ్య, మొగుదాల సత్తమ్మవెంకన్న, షేక్ సలీమా షరీఫ్ గార్లు, వార్డ్ ఆఫీసర్స్ జి. శ్రీరాములు,బి.సాయిరాం మరియు బిల్ కలెక్టర్స్ పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



**గుర్రంపోడు జూన్ 1 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని (జూన్ 2) పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అమరవీరుల త్యాగాలు, దశాబ్దాల పోరాటాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ నేడు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని ఆయన కొనియాడారు. ఆత్మగౌరవం –అభివృద్ధి– సంక్షేమం:ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ... "మన తెలంగాణ... మన గర్వం" అని నినదించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ, గత పదేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు మరియు సంక్షేమ రంగాలలో తెలంగాణ మోడల్ దేశానికే దిక్సూచిగా నిలిచిందని గుర్తుచేశారు.జై తెలంగాణ.. జై బీఆర్ఎస్:తెలంగాణ అస్తిత్వాన్ని, ప్రగతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా బంగారు తెలంగాణ నిర్మాణంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, కేసీఆర్ గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా పనిచేస్తామని పాశం గోపాల్ రెడ్డి పునరుద్ఘాటించారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరింది

**తుర్కపల్లి ,జూన్ 1 (జనంసాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరిందని సర్పంచ్ బొత్తరాములు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో సామూహిక నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు..ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ లబ్ధిదారులు సాగర్ల బాలరాజు సబ్బు భవాని, గడిపే పోచమ్మ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సహకారంతో ఇండ్లను మంజూరు చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, సీనియర్ నాయకులు పెద్దగొల్ల కిష్టయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీశైలం ,జూపల్లి తిరుపతి, శాగ బాలరాజు, వార్డు సభ్యులు మాడిశెట్టి మహేందర్, జల్ల గణేష్ ,గడిపి నరసింహులు, సాగర్ల ఎల్లేష్ , రాయన బోయిన చందు, ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్ సంతోష్ నాయక్



**తుర్కపల్లి , జూన్ 1 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రం లోని జేతురం తండా లో లకావత్ మౌనిక నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారు మౌనిక మాట్లాడుతూ చిన్నతనం లోనే భర్తను కోల్పోయిన తనకు పూరీ గుడిసెలో ఉంటుందన్నరూ . ప్రభుత్వానికి మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు, సర్పంచ్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇల్లు విషయంలో అర్హులైన నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లకు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు . బిర్ల ఐలన్న కు ఆలేరు నియోజకవర్గం రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సక్కుబాయి, పంచాయతీ సెక్రెటరీ అహ్మద్, వార్డు సభ్యులు బద్రు నాయక్, బద్రి నాయక్ విజయ, బాలు నాయక్, సుర నాయక్, తండ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## బీబీనగర్ పోలీసుల తీరు పై ఎస్పి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన సర్పంచ్

**బీబీనగర్ (జనంసాక్షి):**
బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ప్రోటోకాల్ ఉల్లంఘన పట్ల జరిగిన గొడవపై పోలీసులు ఎలాంటి విచారణ చేపట్టకుండానే ఏకపక్షంగా వ్యవహరించారని, పోలీసు స్టేషన్ కు తన భర్తను పిలిపించి తనకు మద్దతుగా వచ్చిన వారిపై సీఐ ప్రభాకర్ రెడ్డి ఎదుట కానిస్టేబుల్ చేయి చేసుకోవడంపై సర్పంచ్ వాణి కృష్ణ రెడ్డి ఆరోపించారు. స్థానిక పోలీసులు కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని తమకు న్యాయం చేయడం లేదని నేరుగా సర్పంచ్ ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన డిఎస్పి సీఐ ప్రభాకర్ రెడ్డి కి ఫోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకుని పూర్తి విచారణ జరిపి చేయి చేసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం.

**ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు**
గ్రామంలో ప్రోటోకాల్ పాటించకుండా ఓ మహిళ సర్పంచ్ ను అవమానానికి గురి చేస్తున్నారని కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో సర్పంచ్ వాణి కృష్ణ రెడ్డి తమ పాలకవర్గ సభ్యులతో కలిసి కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేశారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ, చల్లని తాగునీరు పంపిణీ



**హాలియా, జూన్ 1 జనంసాక్షి:**
మండుతున్న ఎండల మధ్య ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు ఊరటనిచ్చేలా కొత్తపల్లి గ్రామంలో మజ్జిగ, చల్లని తాగునీటిని పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించి, అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, తాగునీటిని అందజేశారు.ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా కూలీలు పనులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ ఏర్పాట్లు చేశారు. కూలీల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అలుగుల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో కూలీలు అప్రమత్తంగా ఉండాలని, తరచూ నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గార్లపాటి గోవర్ధన్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు.



# తప్పును తప్పించుకోవడానికి రాజీనామా..

## లాబీయింగ్ చేసి లాబీ లోకి మళ్ళీ మేడం..

**నల్లగొండ ప్రతినిధి,జూన్ 01,(జనంసాక్షి):**
నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో స్పెషల్ ఆఫీసర్ గా పనిచేస్తున్న పులిపాటి అంజలి గడిచిన కొన్ని రోజుల క్రితం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పాఠశాల ఆవరణంలో ఉన్నటువంటి చెట్లను కిరాయి మనుషుల్ని పెట్టించి మరి సెలవు దినం రోజున అంటే ఆదివారం నాడు నరికి వేయించింది ఇదే విషయమై జనం సాక్షిలో వార్తగా ప్రచురణ చేయడం ద్వారా వెంటనే స్పందించిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు వారిపై కేసు నమోదు చేసి ఫైన్ కట్టించుకోవడం జరిగింది. ఆ తర్వాత విద్యాశాఖ అధికారులు తనపై చర్యలు తీసుకొని తనని సస్పెండ్ చేస్తారేమోనని భయపడి ముందస్తుగానే నాకు పని ఒత్తిడి ఉండడం వల్ల ఉద్యోగానికి రిజైన్ చేస్తున్నానని డీఈఓ కి లెటర్ పెట్టడం జరిగింది మొత్తం సమస్య సద్దుమణిగినాక మళ్ళీ ఉద్యోగం ఎక్కడానికి సిద్ధమైంది మేడం తప్పును తప్పించుకోవడానికి మరో తప్పు చేసినట్లు ఆరోపణలు వెలువెత్తు తున్నాయి మరి తిరిగి జాయిన్ కావడానికి జిల్లా ఉన్నతాధికారులు సహకరించినట్లు తెలుస్తోంది ఇప్పటికే ఆమెపై పలు ఆరోపణలు ఉన్న మళ్లీ ఆ పోస్టింగ్ ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా తిరిగి ఆ ఉద్యోగ బాధ్యతలను ఆమె అప్పగించడం వెనక పెద్ద ఎత్తున లాబీయింగ్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**రేపు జెండా ఎగుర వేయడానికి సిద్ధమైన ఆ అధికారిణి:**
పాఠశాల ఆవరణలో ఉన్నా చెట్లను నరికివేసి సొమ్ము చేసుకుందామనుకున్నా ఆ అధికారిని తనకు తానుగా ఈ ఉద్యోగం చేయలేను అని చెప్పేసి రిజైన్ చేసిన తర్వాత కూడా మళ్లీ ఆమెకే పోస్టింగ్ ఇవ్వడం వెనక చాలా పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్టు ఆరోపణలు వస్తున్నాయి ఇన్ని రోజులపాటు అక్కడే స్థానికంగా పనిచేసే టీచర్ కి ఆ స్పెషల్ ఆఫీసర్ బాధ్యతలను ప్రస్తుత ఇన్చార్జి బాధ్యతలుగా ఇవ్వడం జరిగింది మళ్లీ మేడం అక్కడ అడుగులు పెట్టడంతో అక్కడున్నటువంటి సిబ్బంది భయభ్రాంతులకు గురవుతున్నారు. అలాగే రేపు జూన్ 2 న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పాటశాల లో జెండా ఎగురవేయడం కోసం సిద్దమైనట్లు సమాచారం.మరి ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు మరోసారి ఆలోచించి ఆమె చేసిన తప్పును కప్పిపుచ్చేందుకు తప్పును తప్పించుకునేందుకు చేసిన చర్యలను క్షుణ్ణంగా విచారణ చేసి ఆమె మీద శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కల్లూరు మండలంకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పొట్రూ అర్జున్ రావు

**కల్లూరు జూన్ 1(జనంసాక్షి)**



మండల పరిధిలోని కొత్త ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రధాన అనుచరులు పొట్రూ అర్జున్ రావును కల్లూరు మండలంకాంగ్రెస్ పార్టీఅధ్యక్ష లుగా నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సమక్షంలో ఈ ఎంపిక జరిగి జరిగినట్లు పేర్కొన్నారు. పొట్రూ అర్జున్ రావు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో విశేషమైన కృషి చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆశీస్సులతో అన్ని సామాజిక వర్గాల ఈ నేపథ్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఆశీస్సుల మేరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న. పొట్రూ అర్జున్ రావు పేరును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి కాంగ్రెస్ అధిష్టానానికి సూచించారు. దీంతో పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన పొట్రూ అర్జున్ రావు కు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలా షులు,గ్రామపంచాయతీ సర్పంచులు అభినందనలు తెలుపుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీ పని చేసిన సర్పంచ్



**తుర్కపల్లి ,జూన్ 1 (జనంసాక్షి):** తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడి వారి కష్టాలను తెలుసు కున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం వారితో పాటు కలిసి అమాలీ పనిని చేశారు. అనంతరం గ్రామంలోని సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని గృహప్రవేశాలను ప్రారంభించారు. ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికులతో యాజమాన్యాల చర్చలు సఫలం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం



**రాజపేట, జూన్ 1(జనంసాక్షి):**
కార్మికుల సమ్మెను గుర్తించి యాజమాన్యాలు ముందుకొచ్చి చర్చలతో సమస్యకు పరిష్కారం దొరికిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం అన్నారు. రాజపేట మండలం రఘునాథపురం, భావన రుషి చేనేత కార్మికులు సోమవారం యజమానులు భావన రుషి చేనేత కార్మికులు మధ్యన జరిగిన చర్చలు సఫలమయ్యా యన్నారు. టాకాకు150 నుండి 185 పెంచడానికి ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. ఏఐటియుసి కార్మికుల ఐక్యతతోనే సమస్య పరిష్కారం దొరికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మూల పోచయ్య, కర్నాటి రాజేష్,ఎం డి దస్తగిరి, గణపురం నర్సింలు, దాసరి రమేష్, బల్ల శ్రీనివాస్, మదనాల వెంకటేష్,మదనాల శంకర్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

### హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి



**హాలియా, జూన్ 1 జనంసాక్షి:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హాలియా పట్టణ పరిధిలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పాల్గొని లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు సురక్షితమైన నివాస సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున గృహప్రవేశాలు జరగడం లబ్ధిదారులకు ప్రత్యేక ఆనందాన్ని కలిగించింద న్నారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటి వరకు 55 ఇళ్లలో గృహప్రవేశాలు విజయవంతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. సొంత ఇంటిలో అడుగుపెట్టిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం, మున్సిపాలిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, వివిధ వార్డుల ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, గృహనిర్మాణ శాఖ సిబ్బంది, స్థానిక ప్రముఖులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీ, గృహనిర్మాణ శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేశారు.

# పాడైపోయిన రాతోని చెరువు కాలువ తూముల షట్టర్లు

**◆సంవత్సరాలు గడిచినాపట్టించుకోని అధికారులు**

**◆వృధాగా పోతున్న సాగునీరు**



**పెనుబల్లి, జూన్ 1(జనంసాక్షి)**

పెనుబల్లి మండలంలోని రాతోని చెరువుకాలువల తూముల షట్టర్లు తుప్పు పట్టి పూర్తిగా పాడైపోయాయి. రెండు వేల ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ సాగునీటి వనరుపై అధికారులు శ్రద్ధ చూపడం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. ఖరీఫ్ పంటల సమయంలో షట్టర్లు లీకులై పంట పొలాలపైకి నీరు పారుతోంది. ఆయకట్టు చివరి భూములకు నీరందక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రానున్న వర్షాకాలపు పంటను దృష్టిలో పెట్టుకొని ఈ వేసవి కాలంలోనే షర్టులకు మరమత్తులు చేయించాలని రైతులు కోరుతున్నారు. చెరువు అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా సమస్యలు అలానే ఉంటున్నాయని రైతులు వాపోతున్నారు. చెరువు ఒకటో కాలువ మొదటి, రెండో తూముల షట్టర్లు పూర్తిగా పాడైపోయాయి. చెరువుకి ప్రధానమైన ఈ కాలువ ద్వారా రైతులుఎక్కువ శాతం సాగునీటిని వినియోగిస్తారు. అదేవిధంగా ఈ కాలువ 1వ, 2వ తూముల ద్వారా సాగునీరు ఎక్కువగా ప్రవహిస్తుంది. రాతోని చెరువు ప్రధాన కాలువ తూముల షట్టర్లు పాడైపోవడంవల్ల చెరువులోని నీరు వృధాగా పోతుంది. ఇరిగేషన్ శాఖ అధికారులు పాడైపోయిన తూముల మరమ్మత్తుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తూముల షట్టర్లు ఎప్పటికప్పుడు సరిగా ఉంటే రైతులకు సాగునీరు సక్రమంగా అంది చెరువులోని నీరు వృధా కాకుండా ఉంటుందని రైతులు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా షట్టర్లు లేని తూముల ద్వారా నీరు అధికంగా వృధా అయిపోయి వేసవికాలంలో చెరువు ఎండిపోయి కనీసం పశువులకు తాగునీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. చెరువులోని చేపలు పెంచే కాంట్రాక్టర్ పై ఉన్న శ్రద్ధ చెరువులో నీటి నిలువలపై కనీస శ్రద్ధను నీటిపారుదల శాఖ అధికారులు చూపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. గత ఏడాది రాతోని చెరువులోని సాగునీటిని మే నెలలో చేపల కాంట్రాక్టర్ కోసం ఇరిగేషన్ అధికారులు పశువులకు చుక్కనీరు లేకుండా తూములు తీసి చెరువులోని నీటిని బయటకు వెళ్లగొట్టిన సంఘటన రాతోని ఆయకట్టు రైతులకు విధితమే.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



వలిగొండ, జూన్ 1 (జనం సాక్షి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెంచిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ ప్రారం భోత్సవ కార్యక్రమం మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో సోమవారం సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు నీరజా వెంకటేశ్వర్ రెడ్డి ,మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎస్కే రసూల్ ,సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు, గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు అంబటి గిరిబాబు, ఏర్పుల పద్మ, కాడిగళ్ల రాం నరసింహ, ఇంజమూరి శ్రీను, సలబాద్రి అభినయ్, కట్ట జ్యోతిలక్ష్మి, పులి పలుపుల అండాలు, మాడుగుల స్వర్ణలత, బత్తుల స్వర్ణ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి మండలంలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

**◆నాలుగు గ్రామ పంచాయతీల్లో నూతన గృహాల ప్రారంభం**

**◆గత ప్రభుత్వం ఇండ్లు ఇవ్వలేదు సీఎం**

**◆రేవంత్ రెడ్డి చొరవతోనే పేదలకు సొంతిళ్లు**

**◆ లబ్ధిదారుల ఇండ్లలో పండుగ వాతావరణం**

**◆టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య**





**మాడుగులపల్లి, జూన్ 01 (జనంసాక్షి):**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది మండలంలోని కేశవపురం, గోపాలపురం, ధర్మపురం, గారకుంటపాలెం గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వ పథకం కింద మంజూరైన నూతన గృహాలను టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కొండేటి మల్లయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో ఎవరికీ కూడా సరిగ్గా ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేసిందని విమర్శించారు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని, అర్హులైన లబ్ధిదారులందరికీ ఇండ్లు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, గ్రామాల సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. పేదల సొంతింటి కల సాకారం చేయడమే ఈ ప్రభుత్వ ధ్యేయమన్నారు నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారుల ఇండ్లలో పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త దశరథ, గారకుంటపాలెం ఉపసర్పంచ్ జొన్నలగడ్డ లక్ష్మారెడ్డి, బోడ యాదయ్య, చింతరెడ్డి సైదిరెడ్డి, భాస్కర్ రెడ్డి, గనిపల్లి మోహన్, కొండేటి శంకర్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు తమకు సొంతింటి కల నెరవేర్చినందుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారునికి సహకారం

### కాంగ్రెస్ మండల నాయకుడు మచ్చపోతుల శ్రీనివాస్

**మునుగోడు, జూన్ 1, (జనంసాక్షి)**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిరుపేద కుటుంబాన్ని చెందిన లపంగి సురేష్ లబ్ధిదారునికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మచ్చపోతుల శ్రీనివాస్ 100 బస్తాల సిమెంటును ఇంటి నిర్మాణం కోసం ఉచితంగా అందించారు. లబ్ధిదారుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవ చేస్తూ మానవతా దృక్పథంతో పేదవారికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సిమెంటు బస్తాలను ఉచితంగా అందించిన కాంగ్రెస్ మండల నాయకుడు శ్రీనివాస్ కి వారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.





## ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ సీడ్స్, యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మల్లారెడ్డి

**తుంగతుర్తి జూన్ 1(జనం సాక్షి)**

ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్, నియోజకవర్గ అధ్యక్షుడిగా మద్దిరాల మండల కేంద్రానికి చెందిన ఎలిపెద్ది మల్లారెడ్డి ఎన్నికయ్యారు, సోమవారం మండల కేంద్రంలో విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ల సమావేశంలో తుంగతుర్తి డివిజన్ అధ్యక్షుడు పూసపెల్లి యాదగిరి అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, ఆ కమిటీ సమావేశానికి తిరుమలగిరి, నాగారం, అర్వపల్లి నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి మండలాలలోని ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, సీడ్స్, వ్యాపారులు హాజరయ్యారు. నూతన డివిజన్ అధ్యక్షుడిగా మల్లారెడ్డి, గౌరవ అధ్యక్షులుగా గూండా ఈశ్వరయ్య (తిరుమలగిరి) పూసపెల్లి యాదగిరి( తుంగతుర్తి) ప్రధాన కార్యదర్శిగా బోయపల్లి వీరసోములు (జాజిరెడ్డి గూడెం) కోశాధికారిగా బుర్ర శంకర్ (నాగారం) ఉపాధ్యక్షులుగా బొల్లం సైదులు( తుంగతుర్తి) సోమ వెంకన్న (తిరుమలగిరి) గుగులోతు కృష్ణ (నూతనకల్) ఎన్నికయ్యారు. నూతన డివిజన్ అధ్యక్షులు ఎలిపెద్ది మల్లారెడ్డి మాట్లాడుతూ డీలర్ల సమస్యలు పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, రైతండానికి నాణ్యమైన ఎరువులు మందులు విత్తనాలు అందిస్తూ వారి మన్నలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి డీలర్లు పాల్గొన్నారు.